Andhra Jyothi March 23, 2012, Warangal Edition
(Telugu Daily News Magazine)



# విద్యతోనే సమాజంలో మార్పు

**పేద విద్యార్థులను ఆదుకునేందుకు కృషి ○ శిక్షణ ముగింపు సభలో వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీందర్‌రావు**



సమావేశంలో మాట్లాడుతున్న వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీందర్‌రావు



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

తొర్రూరు, మార్చి 22 (ఆన్‌లైన్): విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. గురువారం పదోతరగతి విద్యార్థులకు ఇస్తున్న 38 రోజుల శిక్షణ క్యాంపు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత విద్యార్థులతో తల్లిదండ్రులకు పాద పూజ చేయించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ఆర్థికంగా కంగిపోయిన కుటుంబాలు, తల్లిదండ్రుల ప్రోత్సాహం లేని విద్యార్థులు విద్యలో రాణించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదవాలన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 280 మంది విద్యార్థులకు శిక్షణ, బోధన కొనసాగించడం జరిగిందన్నారు.

## ఒత్తిడి పెంచవద్దు

పరీక్షల సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులపై ఒత్తిడి కలిగించే విధంగా చేయవద్దని సైకాలజిస్టు గోపి కోరారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయనమాట్లాడుతూ పరీక్షల సమాయంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, క్రొవ్వు అధికంగా ఉన్న ఆహారాన్ని ఇవ్వకూడదన్నారు.

## ఆకట్టుకున్న తోలుబొమ్మలాట

స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషనల్ పప్పెట్రీ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు చేయ్యావద్దని కోరుతూ ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పద్మిణి ఆధ్వర్యంలో తోలు బొమ్మలాట ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను ఆలోచింప చేసింది. ముగింపుసమావేశంలో గ్రీన్ రెవల్యూషనరీ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి, భగత్‌సింగ్ సేవా సమితి నాయకుడు సుశీల్‌కుమార్ సింగ్, గురూజీ రమేష్‌బాబు, టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.యాదగిరి, అకాడమిక్ కో ఆర్డినేటర్ బుధారపు శ్రీనివాస్, హైస్కూల్ హెచ్ఎంలు కమలాకరస్వామి, సీహెచ్ సంజీవరెడ్డి, వి.సోమరాజు, టి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.